11.(46)

దా.కీ 100: 1-5

పల్లవి:సమస్త దేశములారా అందరు పాడుడి అందరు పాడుడి

అ॥ప॥ అందరు యెహోవాకు ఉత్సాహ - ధ్వని చేయుడి

1. సంతోషముగను యెహోవాను సేవించుడి
ఉత్సాహగానము చేయుచు సన్నిధికి రండి ॥సమస్త॥

2. యెహోవాయె మీ దేవుడని తెలిసికొనుడి
ఆయనే మనలను కలుగ జేసినవాడు ॥సమస్త॥

3. మనమెల్లర మాయనకు ప్రజలమైతిమి
ఆయన మేపు గొర్రెలమై యున్నవారము ॥సమస్త॥

4. కృతజ్ఞతార్పణలతోను గుమ్మములలో
ఆవరణములలో కీర్తనలతో ప్రవేశించుడి ॥సమస్త॥

5. ఆయనను స్తుతించుడి ఆయనను స్తుతించుడి
ఆయన నామమునకు స్తుతులు చెల్లించుడి ॥సమస్త॥

6. దయా మయుండగు యెహోవా కృప నిత్యము
ఆయన సత్యము తరతరములుండును ॥సమస్త॥